తుఫానుగా మారనున్న వాయుగుండం

- ఒడిశా, బెంగాల్, బంగ్లాదేశ్‌పై 'రెమల్' ప్రభావం
- ఆదివారం తీరం దాటే అవకాశం

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం ఈశాన్యం వైపునకు కదిలి శుక్రవారం ఉదయం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది బంగ్లాదేశ్‌లోని ఖేర్పురకు దక్షిణ నైరుతీ దిశగా 750 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. ఈశాన్యం వైపునకు కదులుతూ శనివారం నాటికి తుఫాన్‌గా బలపడనున్నదని వాతావరణశాఖ పేర్కొన్నది. ఆదివారం బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే అవకాశమున్నదని తెలిపింది. దీనికి రెమల్ తుఫాన్‌గా పేరుపెట్టింది. ఈ నేపథ్యంలో ఈశాన్య రాష్ట్రాలకు భారీ వర్ష సూచన చేసింది. బెంగాల్, ఉత్తర ఒడిశా, మిజోరాం, త్రిపుర, మణిపూర్ రాష్ట్రాలకు హెచ్చరికలు జారీచేసింది. తీరందాటే సమయంలో భారీ వర్షాలతోపాటు గంటకు 102 కి.మీ.వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లోని మిగిలిన ప్రాంతం, ఉత్తర మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం నైరుతీ రుతుపవనాలు విస్తరించాయి.

ఏపీలో రెండు రోజులు వర్షాలు..

మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమయిందని దీని ప్రభావంతో రెండు రోజులపాటు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి సునంద తెలిపారు. వాయుగుండం ఈశాన్యం దిశగా కదులుతూ బలపడుతున్నదని.. శనివారం తుఫానుగా మారబోతున్నదని తెలిపారు. సోమవారం అర్ధరాత్రి కల్లా బంగ్లాదేశ్ – పశ్చిమబెంగాల్ మధ్య తీరం దాటుతుందని పేర్కొన్నారు. అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని తెలిపారు.

తెలంగాణలో తేలికపాటి వానలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది. ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడొచ్చని వెల్లడించింది. గురువారం అత్యధికంగా హనుమకొండ జిల్లా వేలేర్ మండలంలో 6.2సెం.మీ, జనగామ జిల్లా మల్కాపూర్‌లో 5.2, యాదాద్రిలో 3.8, జగిత్యాల జిల్లా గొల్లపల్లిలో 3.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలతోపాటు ఉప్పల్, ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం పడింది.

రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన విత్తనమేళా-2024కు హాజరైన రైతులు

విత్తనాల కోసం రైతన్న అరిగోస

- రాష్ట్రవ్యాప్తంగా విత్తనాల కొరత
- అందుబాటులో ఉంచని సర్కారు
- అన్నదాతలకు తప్పని పడిగాపులు
- పలు విత్తన మేళాల్లో గందరగోళం
- టీ సోనా, ఆర్ఎన్ఆర్‌కు డిమాండ్
- విత్తనాలు లేక అన్నదాతల ఆగ్రహం

> సర్కారు అలసత్వం.. అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. వానకాలం ముంచుకొస్తున్న తరుణంలో రాష్ట్రంలో ఎక్కడచూసినా విత్తనాల కోసం అన్నదాత అరిగోస పడుతున్నాడు. డిమాండ్ మేరకు సరిపడా, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచకపోవడంతో వారికి పాట్లు తప్పడం లేదు. రంగారెడ్డి జిల్లా కందవాడలో, కామారెడ్డి జిల్లా రాజంపేటలో విత్తనాలు, ఎరువుల కోసం రోజంతా ఎర్రటి ఎండలో రైతులు క్యూలో నిల్చొని తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఏర్పాటుచేసిన విత్తన మేళాల్లో అవసరమైన విత్తనాలు సరిపడా ఉంచలేదని పలుచోట్ల రైతులు నిరసన వ్యక్తం చేశారు.

వ్యవసాయ యూనివర్సిటీ/చేవెళ్ల రూరల్/రాజంపేట, మే 24: రాష్ట్రంలో రైతులకు విత్తనాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతున్నది. ముందస్తు ప్రణాళిక లోపించడంతో సరిపడా విత్తనాలు లభ్యం కావడం లేదు. గత యాసంగిలో ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా ఒకవైపు పంటలు ఎండిపోగా, మరోవైపు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టాలపాలయ్యారు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ఈ వానకాలం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న ఆశ రైతుల్లో చిగురించింది. ఆ ఆశను సర్కారు నిర్లక్ష్యం విత్తన కొరత రూపంలో ఆదిలోనే తుంచేసేలా వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించిన విత్తన మేళాల్లో రైతులు పోటెత్తారు. వారికి అవసరమైన విత్తనాలు సరిపోను లేక తీవ్ర నిరాశకు గురయ్యారు. గత పదేండ్లలో ఇంతటి గోస పడలేదని తమ గోడు వెళ్లబోసుకున్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన మేళాకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సరిపడా విత్తనాలు లేక చాలామంది రైతులు నిరాశగా వెనుదిరిగిపోయారు. ఈ మేళాలో 16 రకాల పంటలకు 67 రకాల విత్తనాలను సుమారు 20 వేల క్వింటాళ్ల వరకు అందుబాటులో ఉంచారు. ఇందులో ప్రధానంగా తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్-11718 విత్తనాలను రైతులు అడిగారు. సరిపడా లేక రైతులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒకేచోట అన్నిరకాల విత్తనాలు ఉంచడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

కందవాడలో ఎండలో రైతుల పాట్లు

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధి కందవాడలోని రైతువేదికలో శుక్రవారం రైతులు సబ్సిడీ జనుము, జీలుగ విత్తనాల కోసం ఉదయం నుంచి ఎండలోనే పడిగాపులు కాశారు. అధికారులు కనీసం నీరు, నీడ సదుపాయాలు కూడా ఏర్పాటుచేయలేదు. తోపులాట కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై మండిపడ్డారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు రైతులను సముదాయించి పర్మిట్ స్లిప్పులను అందజేశారు.

రాజేంద్రనగర్‌లో విత్తన మేళాను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ కమిషనర్ గోపి తదితరులు

పత్తి విత్తన రకం	ప్రభుత్వ ధర(రూ.)	బ్లాక్‌లో అమ్ముతున్న ధర(రూ.)
రేవంత్	864	2000-2500
ఆధ్య	864	1200-1600
యూఎస్-7067	864	1600-1800
సదానంద్	864	1400-1600

జీలుగ విత్తనాల కోసం పడిగాపులు

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండ ప్రాథమిక సహకార సంఘం వద్ద శుక్రవారం జీలుగ విత్తనాల కోసం రైతులు పడిగాపులు పడ్డారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండుటెండలో కాగితాలతో క్యూలోనే నిలిచి ఉన్నారు. కాగితాలు ఎగిరిపోకుండా వాటిపై చిన్నచిన్న రాళ్లను ఉంచారు. గంటల తరబడి క్యూలో నిల్చుని వెళ్తే ఒక పాస్ పుస్తకానికి ఒక బస్తా చొప్పున విత్తనాలు ఇవ్వడంతో అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సరిపడా ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు.

వికారాబాద్‌లో పత్తి విత్తనాల బ్లాక్ దందా

హైదరాబాద్/వికారాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లాలో ఓ వైపు నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతుండగా, పత్తి విత్తనాల బ్లాక్ దందా జోరుగా కొనసాగుతున్నది. రేవంత్, ఆధ్య, యూఎస్-7067, సదానంద్ రకాల పత్తి విత్తనాలకు అధిక డిమాండ్ ఉన్నది. వాటి కోసం రైతులు డీలర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తున్నది. డీలర్లు విత్తనాలు స్టాక్ లేవంటూ బ్లాక్‌లో అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏ రకం పత్తి విత్తనాలైనా ఒక ప్యాకెట్ ధర రూ.864గా ప్రభుత్వం నిర్ణయించగా, డీలర్లు బ్లాక్‌లో ఒక్కో ప్యాకెట్‌పై అదనంగా రూ.1,000కి పైగా విక్రయిస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. ఇటీవలే వ్యవసాయాధికారులు, పోలీసులు దాడులు చేసి జిల్లాలోని కొడంగల్, యాలాల్, దౌల్తాబాద్ మండలాల్లో రూ.39 లక్షల విలువ చేసే 23 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. అయినా ఈ దందా ఆగడం లేదు.

విత్తనాలు, ఎరువులు సిద్ధం: గోపి

వానకాలం సాగుకు రాష్ట్రంలో అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచనున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ బీ గోపి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన విత్తనమేళా-2024ను ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలోని రైతుల డిమాండ్‌కు అనుగుణంగా అన్ని జిల్లాల్లో అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచడానికి రెండు నెలల నుంచి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కమిషనర్ గోపి చెప్పారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు విత్తన చట్టంలో సవరణలకు కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు. విత్తన మేళాలో 2,800 మంది రైతులకుపైగా హాజరయ్యారు. రూ.73.5 లక్షల విలువైన 482 క్వింటాళ్ల విత్తనాలను ఒక్కరోజే కొనుగోలు చేశారు.

13.32 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం

అందుబాటులో 56 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు: తుమ్మల

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 13,32,827 క్వింటాళ్ల సన్నరకం వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం సచివాలయంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, జిల్లాల వారీగా అమ్మకాలు, పత్తి విత్తనాల అమ్మకాలు, లభ్యత వివరాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిరుటి కంటే ఈ ఏడాది 15.75 లక్షల క్వింటాళ్ల విత్తనాలను అధికంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. వర్షాల కారణంగా కొన్నిచోట్ల పచ్చిరొట్ట విత్తనాలకు అధిక డిమాండ్ ఉన్నదని, ఆ మేరకు ఏజెన్సీలతో సీడ్స్, నేషనల్ సీడ్ కార్పొరేషన్‌తో సమన్వయం చేసుకొంటూ అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 50,942 క్వింటాళ్ల జీలుగ, 11,616 క్వింటాళ్ల జనుము, 236 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలను అందుబాటులో ఉంచామని వివరించారు. 20,518 క్వింటాళ్లు అంటే రూ.1140.22 కోట్ల విలువైన విత్తనాలను రైతులు కొనుగోలు చేశారని అధికారులు మంత్రికి వివరించారు. 30,400 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరం మేరకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే 56 లక్షల పత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, 7.22 లక్షల పత్తి విత్తన ప్యాకెట్ల విక్రయం జరిగిందని తెలిపారు. అన్ని స్టాక్ పాయింట్లను రోజువారీ తనిఖీలు చేస్తూ ఎరువుల సరఫరాలో ఎక్కడా ఆటంకం రాకుండా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. అంతకుముందు రైతు భరోసా, పంటల బీమా విధివిధానాలపై అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, సభ్యుడు నల్లమల వెంకటేశ్వర్లుతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు.

ఆదిలాబాద్‌లో పోలీసులు, వ్యవసాయ అధికారులు పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు

ఆగని నకిలీ విత్తన దందా

- ఆదిలాబాద్‌లో నకిలీ విత్తన తయారీ కేంద్రం గుట్టురట్టు
- జడ్చర్లలో 2.21 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టివేత
- తాండూరు, బెజ్జూరులో 95 కిలోలు స్వాధీనం

ఆదిలాబాద్/జడ్చర్లటౌన్/తాండూర్/బెజ్జూర్: రాష్ట్రవ్యాప్తంగా నకిలీ విత్తన దందా ఆగడం లేదు. రాష్ట్ర సరిహద్దులను దాటి టన్నులకొద్దీ నకిలీ విత్తనాలు మార్కెట్లలో అమ్మకానికి వస్తున్నాయి. దీంతో ప్రభుత్వ వైఫల్యం, అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఫలితంగా నకిలీల బెడద రైతులను తీవ్రంగా వేధిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రం గుట్టు రట్టయింది. శుక్రవారం మధ్యాహ్నం రాంనగర్ ప్రాంతంలో గోదాములో నకిలీ విత్తనాలు తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేసి నిర్వాహకుడు సామ అశోక్ రెడ్డితోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ గౌస్ ఆలంతోపాటు వ్యవసాయ శాఖ, పోలీసు అధికారులతో ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ బృందం విత్తన తయారీ కేంద్రపై దాడి చేశారు. వివిధ కంపెనీలకు చెందిన 945 పత్తి విత్తన ప్యాకెట్లతోపాటు 50 కిలోల విడి పత్తి విత్తనాలు, 330 బ్యాగులు జొన్న విత్తనాలు, నకిలీ విత్తనాల తయారీకి ఉపయోగించే కలర్, కెమికల్‌ను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.19,39,908 ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గోప్లాపూర్ గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను అధికారులు పట్టుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు నిల్వ చేసినట్టు సమాచారం రావడంతో వ్యవసాయాధికారులు, పోలీసులు గురువారం అర్ధరాత్రి దాడి చేసి పట్టుకున్నట్టు ఏఎస్పీ రాములు శుక్రవారం వెల్లడించారు. విత్తనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కొత్తపల్లిలో పోలీసులు, వ్యవసాయాధికారులు శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. కొత్తపల్లికి చెందిన ఎర్రపోతు రాజు ఇంటిలో రూ.50 వేల విలువైన 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డట్టు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సోమిని గ్రామానికి చెందిన తొర్రెం ప్రశాంత్ వద్ద 70 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్టు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపారు. వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

జడ్చర్లలో నకిలీ విత్తనాలతోపాటు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగిత్యాల జిల్లా రాఘవపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐకేపీ సెర్ప్ సీసీ, సిబ్బందిని నిలదీస్తున్న రైతులు

వడ్లు చెరువులో పారబోస్తం

- 20 రోజులైనా గింజా కొనలే
- ఎమ్మెల్యే అనుచరులు కేటాయించిన కొనుగోలు సెంటర్ ఇన్‌చార్జిని మార్చాలి
- మంచిర్యాల జిల్లా పోతన్‌పల్లి రైతుల డిమాండ్

పోతన్‌పల్లిలో మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల డీఎం గోపాల్‌తో మాట్లాడుతున్న రైతులు

భీమారం, మే 24: 'చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరులు పోతన్‌పల్లి పీఏసీఎస్ సెంటర్‌ను భూక్య రాజ్‌కుమార్‌కు కేటాయించారు. ఆయన ఒక్క రోజు కూడా ఇక్కడికి వచ్చింది లేదు. 20 రోజులైతుంది. ఒక్క గింజా కూడా కొన్నది లేదు. మా వడ్లు మొత్తం చెరువులో పడేస్తాం' అని మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోతన్‌పల్లి గ్రామ రైతులు మండిపడ్డారు. పోతన్‌పల్లి సెంటర్ నిర్వాహకుడిని మార్చాలని డిమాండ్ చేస్తూ గురువారం మంచిర్యాలలో అదనపు కలెక్టర్‌ను కలిసి రైతులు ఫిర్యాదు చేయగా, శుక్రవారం మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల డీఎం గోపాల్ పోతన్‌పల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు రాజ్‌కుమార్ రైతులపట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని, వర్షాలు వచ్చే అవకాశమున్నందున త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలని, అవసరమైతే పోతన్‌పల్లిలో ఐకేపీగానీ.. డీసీఎంఎస్‌కు కొనుగోళ్ల బాధ్యత అప్పగించాలని రైతులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని డీఎం గోపాల్ రైతులకు హామీ ఇచ్చారు. అంతకుముందు డీఎం గోపాల్ దాంపూర్ ఐకేపీ ఇన్‌చార్జి పద్మతో ఫోన్‌లో మాట్లాడారు. అక్కడనుంచి గన్నీ బ్యాగులు ఇక్కడ ఎందుకు వేశారని అడిగారు. రైతులు అక్కడ సెంటర్ లేదని తెలిపారని, దాంతో గన్నీ బ్యాగులను పోతన్‌పల్లి రైతులకు పంపినట్టు ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండగా, పాత వారిని తొలిగించి కాంగ్రెస్ కార్యకర్తకు ఈ సెంటర్ అప్పజెప్పడం విశేషం. ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్ నాయక్, రైతులు పానుగంటి లచ్చన్న, ఎడ్ల నారాయణ, నరేందర్, జర్పుల రమేశ్, దుర్గం రమేశ్, ఆకుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ధాన్యం కటింగ్

- ఆన్‌లైన్ వివరాల నమోదులో జాప్యం
- రాఘవపేట ఐకేపీ సీసీ, నిర్వాహకులపై రైతుల ఆగ్రహం

మల్లాపూర్, మే 24: ఇష్టారాజ్యంగా వడ్లకోత పెడుతుండటం, రైతుల కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై రైతులు మండిపడుతున్నారు. శుక్రవారం సెంటర్‌ను సందర్శించిన సెర్ప్ సీసీ రాజు, నిర్వాహకులపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. సెంటర్ నుంచి ఇప్పటి వరకు 40 లారీలకు పైగా ధాన్యాన్ని మిల్లులకు తరలించగా, 11 లారీల ట్రక్‌షీట్ల వివరాలే ఆన్‌లైన్‌లో నమోదు చేశారని రైతులు ఆరోపించారు. సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో ధాన్యం నగదు కోసం ఎదురుచూడాల్సి వస్తున్నదని అన్నారు. రైతుల వివరాల డాటా ఎంట్రీని కొనుగోలు కేంద్రంలో కాకుండా పక్క గ్రామంలో చేయడంపై మండిపడ్డారు. ఈ విషయమై సీసీ రాజును వివరణ కోరగా.. రైతుల వివరాల డాటా ఎంట్రీ ప్రక్రియ ఆలస్యం జరిగిన మాట వాస్తమేనని, మిగిలిన ట్రక్ షీట్లను తెచ్చి ఎలాంటి కటింగ్ లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసి నాలుగు రోజుల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

తెరుచుకున్న జీవన్‌రెడ్డి మాల్

హైకోర్టు ఆదేశాలతో దిగొచ్చిన ఆర్టీసీ అధికారులు

ఆర్మూర్‌టౌన్, మే 24: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు హైకోర్టు ఆదేశాలతో శుక్రవారం తెరిచారు. బకాయిలు చెల్లించలేదని పేర్కొంటూ ఈ నెల 16న ఆర్టీసీ జీవన్‌రెడ్డి మాల్‌ను సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకున్న విష్ణుజిత్ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్‌కు లిమిటెడ్ పేరు మీద ఆశన్నగారి రజితారెడ్డి మాల్ సీజ్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించారు. దీంతో బకాయిలు కట్టేందుకు గడువు ఇచ్చి మాల్‌ను తెరవాలని న్యాయస్థానం ఆదేశించింది. వారం రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే మళ్లీ స్వాధీనం చేసుకోవచ్చని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మరోవైపు, న్యాయం గెలిచిందంటూ జీవన్‌రెడ్డి అనుచరులు సంబురాలు జరుపుకొన్నారు.

BEFORE THE HON`BLE DEBT RECOVERY TRIBUNAL – II, AT: HYDERABAD
S.A. NO. 170 OF 2024.
Between:
Iris Joseph and others,Rep., Regd. GPA Holder, Ms. Angela Benjamin, ... Applicants
AND
Shriram Finance Ltd., and others. ... Respondents
To
1. Smt. Vijayalakshmi, W/o. Late. M.Ranganayakulu, Aged: 50 Years, Occ: Housewife,
2. Mr. M.V. Gopichand, S/o. Late. M. Ranganayakulu, Aged: 30 Years, Occ: Business,
3. Mr. M.Eswar, S/o. Late. M.Ranganayakulu, Aged: 29 Years, Occ: Business, (Serial Nos. 1 to 3 are R/o. 4-14-715/2, P. No. 712/2, Surya Nagar Colony, Hayathnagar, Ranga Reddy District).
Please take notice that the above said S.A.No. 170 of 2024 has been filed by the Applicants seeking to Declare Possession Notice Dt. 01.03.2024 issued by Shriram City Union Finance Ltd., as illegal and to set aside the said notice and with reliefs, before the Hon`ble Debt Recovery Tribunal – II, at Abids, Hyderabad, the Hon`ble Tribunal in view of evading of Notices-through RPAD by Serial Nos. 1 to 3 herein who are Respondent Nos. 3 to 5 in S.A. No. 170 of 2024, and as per orders dated 22.05.2024 of the Hon`ble Tribunal to take out notice through Paper Publication, the same is carried out by treating the same through this Publication as "NOTICE", seeking "YOURS" presence before this Hon`ble Tribunal.
The Hon`ble Tribunal has posted the above said case on 15.07.2024 at 11:00 A.M., for your appearance, failing to appear in said case, the same will be proceeded with in your absence and will be decided on merits.
// BY ORDER OF THE HON`BLE TRIBUNAL //
Sd/- **KHAJA AIJAZUDDIN,**
T. SRIDHAR REDDY, Advocates
A to Z Associates, No. 404, 4th Floor, "Mogul's Court", # 5-9-60, Basheerbagh, Hyd-500 001, TS, **Mobile: 9391312643,**
E-mail: khajaaijaz001@gmail.com

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డినే గెలిపించండి

ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డినే గెలిపించాలని ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం పట్టభద్రులను కోరారు. ప్రజలపక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలిచే ధైర్యం ఆయనకే ఉన్నదని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిరుద్యోగుల ఆకాంక్షల అమలు కోసం పోరాడాలంటనే రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు.

శ్రీధర్‌రెడ్డి హత్య.. రాజకీయ కుట్రేనా?

- అదే రోజు మరోచోట కాంగ్రెస్ నేతల హల్‌చల్
- లక్ష్మీపల్లి శివారులో రైతు పాలం ఫెన్సింగ్ కడ్డీల ధ్వంసం
- సీసీ కెమెరాలో రికార్డైన దృశ్యాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు

కొల్లాపూర్ రూరల్/చిన్నంబావి, మే 24 : వనపర్తి జిల్లా లక్ష్మీపల్లిలో జరిగిన శ్రీధర్‌రెడ్డి హత్య వెనుక రాజకీయ కుట్ర ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయకోణంలో హత్య జరిగిందని గ్రామస్థులు పేర్కొంటుండగా, వారి వాదనకు బలం చేకూరే విధంగా హత్య జరిగిన రోజు రాత్రి లక్ష్మీపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొందరు గ్రామ శివారులో ఉన్న రామరాజుయాదవ్ అనే రైతు పొలం ఫెన్సింగ్ కడ్డీలను ధ్వంసం చేశారు. తన పొలంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ఈ దృశ్యాలు రికార్డు అయినట్టు రామరాజు తెలిపాడు. కాగా, శ్రీధర్‌రెడ్డి హత్య.. ఫెన్సింగ్ కడ్డీలు ధ్వంసం చేసిన వ్యక్తులకు ఏమైనా సంబంధం ఉందా అన్నకోణంలో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, ఎంతో సౌమ్యుడైన శ్రీధర్‌రెడ్డి హత్య ముమ్మాటికి రాజకీయ నాయకుల ప్రోద్బలంతోనే జరిగి ఉంటుందని స్థానికంగా చర్చ జరుగుతున్నది.

కాంగ్రెస్ నేతల దాడిలో ధ్వంసమైన పొలానికి ఉన్న రక్షణ కడ్డీలు, ఫెన్సింగ్

హత్యకు కారకులను వెంటనే అరెస్టు చేయాలని గ్రామ ఉపసర్పంచ్ స్వామి డిమాండ్ చేశారు. శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిన స్థలాన్ని శుక్రవారం ఎస్పీ రక్షిత కే.మూర్తి, డీఎస్పీ వెంకటేశ్వరావు, సీఐ నాగభూషణం పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్‌తో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు.

మల్లేశ్ హత్యకు రాజకీయ సంబంధం లేదు

నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మే 24 : గతేడాది నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామ శివారులో హత్యకు గురైన చిక్కేపల్లి మల్లేశ్‌కు రాజకీయాలకు సంబంధం లేదని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 29వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన చిక్కేపల్లి నరేశ్, అతడి బామ్మర్ది ఆడేంగిరి అలియాస్ గురువయ్య కలిసి భూ వివాదం విషయంలో తన భర్తను హత్య చేశారని మల్లేశ్ భార్య నిర్మల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్